క్లుప్తంగా

జేసీఐ రైజింగ్ సేవా సంస్థకు అవార్డులు



అవార్డులతో సంస్థ సభ్యులు

పాలకొల్లు సెంట్రల్: జేసీఐ పాలకొల్లు రైజింగ్ సేవా సంస్థ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ కావలి మౌని తెలిపారు. ఇటీవల వైజాగ్‌లో జరిగిన జోన్ కాన్ఫరెన్స్‌లో పట్టణ జేసీఐకి పలు కేటగిరీల్లో అవార్డులు దక్కాయి. బెస్ట్ ప్రెసిడెంట్, బెస్ట్ ఆఫీసర్, బెస్ట్ జూనియర్ జేసీ రన్నర్, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ విన్నర్, బెస్ట్ ట్రైనింగ్ విన్నర్ అవార్డులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు జేసీఐ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో మీనా మణిదీప్, సెక్రటరీ అనూష, ట్రెజరర్ కారుమూరి సరిత, కారుమూరి ప్రదీప్, కౌశిక్, విష్ణు, మౌనిక, మంత్రవర్తు సూరిబాబు, వేణు, వంకదార తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చండీహోమం



చండీహోమం నిర్వహిస్తున్న కర్రి సుబ్బారెడ్డి, శాంతి దంపతులు

పెనుమంట్ర: పెనుమంట్రలో వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి శుక్రవారం సోమరాజు గ్రామానికి చెందిన హైదరాబాద్‌లోని సత్య బిల్డర్స్ అధినేత కర్రి సుబ్బారెడ్డి, శాంతి దంపతుల ఆధ్వర్యంలో చండీహోమం, శాంతి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి సుబ్బారెడ్డి దాతృత్వంతో రూ.6 లక్షలు విలువ గల వెండి చీరను తయారు చేయించారు. ఈ చీరను శనివారం అమ్మవారికి సమర్పించేందుకు గాను చండీహోమాన్ని నిర్వహించారు. రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, వైఎస్సార్ సీపీ యువజన నాయకుడు చెరుకువాడ నర్సింహారాజు(నరేష్) ఆధ్వర్యంలో అమ్మవారికి చీరను సమర్పించనున్నట్లు ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ తమ్మంపూడి సాయినారాయణరెడ్డి తెలిపారు.

డీఎన్నార్ విద్యార్థినుల కలశ యాత్ర



కలశ యాత్రలో విద్యార్థినులు

పాలకొల్లు సెంట్రల్: ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ పురస్కరించుకుని స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు శుక్రవారం దోసిలి మట్టి దోసిలి బియ్యం కార్యక్రమంలో భాగంగా కలశ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కోళ్లాబాణి మాట్లాడుతూ కళాశాల సిబ్బంది, విద్యార్థులు, దాతలు విరాళంగా ఇచ్చిన బియ్యాన్ని ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్‌కు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవికిరణ్, పీవో నోబుల్ రాజ్, మురళి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

నేడు 'జగనన్నే మా జీవన జ్యోతి'

బీసీలతో కాగడాల ప్రదర్శన

పాలకొల్లు అర్బన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన ఈ నాలుగేళ్ల కాలంలో బహుజన వర్గాలకు చేసిన మేలును ప్రజలకు వివరించాలనే లక్ష్యంతో జగనన్నే మా జీవన జ్యోతి కార్యక్రమాన్ని చేపట్టినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు ముద్దాల గణేష్ భవాని తెలిపారు. పాలకొల్లు మండలం దగ్గులూరులో శుక్రవారం జగనన్నే మా జీవన జ్యోతి పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 6.30 గంటల వరకు కాగడాలు, కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు గణేష్ భవాని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నక్కల కోటేశ్వరరావు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేటి సూర్యనారాయణ, గుడిమెట్ల సుబ్బారావు, శల బసవ బాలాజీ, విశ్వనాథం బసవ ముత్యాలు, అంధే ఏసుకుమార్, విశ్వనాథం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

భీమవరం అర్బన్: ఈవ్‌టీజింగ్‌కు పాల్పడి విద్యార్థుల తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని దిశ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ విజయలక్ష్మి సూచించారు. భీమవరం మండలం అనాకోడేరులోని డీఎన్నార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఈవ్‌టీజింగ్, దిశ యాప్, పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.వెంకటేశ్వర్లు, అల్లూరి రుదకుమార్ రాజు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ గూడపాటి మిల్లన్, రేపాక వెంకన్నబాబు, బి.మేరీ పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష.. ఓ చరిత్ర

రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



నరసాపురం: పట్టణంలోని బీలర్ హైస్కూల్ వద్ద జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో రోగులకు మందులు అందిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



పాలకొల్లు అర్బన్: పాలకొల్లు మండలం కొత్తపేటలో జరిగిన వైద్య శిబిరంలో ఆరోగ్యశ్రీ కార్డులు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

నరసాపురం: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలు రాష్ట్రంలో ఓ చరిత్ర అని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఈ పథకం అమలు తీరును దేశంలోని అన్ని రాష్ట్రాల నేతలు ప్రశంసిస్తున్నారని చెప్పారు. నరసాపురం పట్టణం 1 నుంచి 7 వరకు వార్డులకు సంబంధించి శుక్రవారం బీలర్ హైస్కూల్ వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రసాదరాజు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. రోగమొస్తే పేదలు వైద్యం కోసం అప్పుల పాలు కాకూడదనే మహత్తర లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని వివరించారు. ఆదే ఉద్దేశ్యంతో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని అమల్లోకి తెచ్చారన్నారు. ఆ పథకం దేశవ్యాప్తంగా పేరు తెచ్చుకుందని చెప్పారు. వైఎస్సార్ తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత బలోపేతం చేశారన్నారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీలో 3,200 రకాల జబ్బులకు వైద్యం చేసేలా పథకాన్ని పటిష్టం చేశారన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వలంటీర్లు, గృహసారథులు, ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి బీపీ, షుగర్ తదితర అనేక రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారని చెప్పారు. వార్డులు, గ్రామాల ప్రజలకు దగ్గర ప్రాంతాల్లో క్యాంపులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే ఉచితంగా మందులు అందిస్తారని చెప్పారు. పెద్దపెద్ద జబ్బులు ఉంటే ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్స తీసుకునేలా చర్యలు చేపడతారని తెలిపారు. ఇదిలా ఉంటే ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. శిబిరానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, వైస్ చైర్మన్ కామన నాగిని, మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, మత్స్యకార సొసైటీల సంఘం జిల్లా అధ్యక్షుడు అండ్రాజు చల్లారావు, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, నరసాపురం సొసైటీ అధ్యక్షుడు షేక్ బులిమస్తాన్, కౌన్సిలర్లు సోమరాజు దుర్గాభవాని, మల్లాడి బుజ్జి, పతివాడ మార్కెండేయులు, బొంతు రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి సీఎం జగన్ కృషి

పాలకొల్లు అర్బన్: సంక్షేమం, అభివృద్ధితో పాటు ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన చేసి వాడవాడలా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) తెలిపారు. పాలకొల్లు మండలం కొత్తపేట గ్రామ సచివాలయ ఆవరణలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ప్రజలు చిన్నచిన్న అనారోగ్య సమస్యలతో ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లి రక్త పరీక్షలు, స్కానింగ్ పేరుతో వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సొచ్చేదని, ఆ పేద ప్రజల అవసరం లేకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ వైద్యులను రోగుల వద్దకు పంపించి వారికి అవసరమైన వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నారన్నారు.

వచ్చేనెల 15 నుంచి 'జనంలో జగనన్న'

నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు 'జనంలో జగనన్న' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గుడాల గోపి వెల్లడించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాల్సి ఉంటుందన్నారు. వైద్య శిబిరంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ అద్దాల ప్రతాప్ కుమార్, డాక్టర్ గంగాభవాని, డాక్టర్ సుధీర్, డాక్టర్ సత్య సౌజన్యలు 1,004 మందిని పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. 9 మందిని ఆరోగ్యశ్రీకి సిఫార్సు చేశారు. అలాగే 162 మందికి కంటి పరీక్షలు చేసి వారిలో 116 మందికి కళ్ల జోళ్లు అందజేశారు. ఆరుగురు రోగులు తీసుకున్నారు. 7 గురికి కంటి శస్త్ర చికిత్సలు చేయించడానికి చర్యలు తీసుకున్నారు. గ్రామ సర్పంచ్ కవురు భారతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనంద ప్రకాష్, టీటీడీ పాలక మండలి సభ్యుడు మేకా శేషుబాబు, ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, జెడ్పీటీసీ సదసన గోవిందరాజుల నాయుడు, వైఎస్సార్ సీపీ రం జిల్లా కార్యదర్శి, వెందులూరు నియోజకవర్గాల పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యద్ద తాతాజీ, ఎంపీటీసీ పెదపాటి వెంకటరత్నం, మండల పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత చిట్టూరి ఏడుకొండలు, పార్టీ మండల కన్వీనర్ ఎం.మైకేల్‌రాజు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుందులపల్లి విన్నస్‌బాబు, సర్పంచ్‌లు నడపన శ్రీనివాసరావు, గుమ్మాపు పెద్దిరాజు, రావూరి నగేష్ కుమార్, యాండ్ర గోపి, మండల నాని, కడలి శ్రీనివాసు, దాసరి లాజరు, కవురు గాంధీ, రాపాక సునిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యాన్ని కాపాడటమే వైఎస్సార్ సీపీ లక్ష్యం

నరసాపురం రూరల్: ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ బాధ్యతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలం కొప్పర్రు పెదపేట సచివాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో గ్రామ సర్పంచ్ నల్లి వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. గ్రామ స్థాయిలో నిపుణులైన వైద్యులతో అవసరమైన వారందరికీ సేవలందించడం దేశ చరిత్రలో ప్రథమమన్నారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్య వివరాలను నమోదు చేసుకుని అవసరమైన వారికి వైద్యం అందించడమే ఈ బృహత్తర కార్యక్రమం ముఖ్య లక్ష్యమని ఆయన తెలిపారు. శిబిరంలో ఐదుగురు వైద్యుల బృందం రోగులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడంతో పాటు, మెరుగైన వైద్య సేవలు అవసరమైన పలువురిని ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు సూచించారు. తొలుత పెదపేటలో రూ.20.80 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనం, రూ.26 లక్షలతో నిర్మించిన సీసీ రహదారి, కావలదేవులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, డీసీసీబీ డైరెక్టర్ జాన్ కెనడి, ఎంపీటీసీ బర్లా కాంతకుమారి, వైస్ ప్రెసిడెంట్ అంది రవికుమార్, రావి అమ్మాజీ, ఇంజేటి రాబర్ట్, పోలిశెట్టి గోపీనాథ్, నల్లి జేమ్స్, రావి ఎర్రబ్బులు, పాశ వర్థనం, మైలాబత్తుల శీను, చిన్ని దండు, ఇంజేటి అబ్రహం, ఇంజేటి జార్జి, ఎంపీడీవో ఎన్వీ శివప్రసాద్ యాదవ్, వైద్య సిబ్బంది, వాలంటీర్లు, ఆశా వర్కర్లు, ఆరోగ్య మిత్ర, పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత

మొగల్తూరు: వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, నరసాపురం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మొగల్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసాదరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద కుటుంబాలకు వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది, వలంటీర్లు, ఆశా వర్కర్లు, ఆరోగ్యశ్రీ వర్క ఉద్యోగులు ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షల కోసం వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరిస్తూ అనారోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కంటి పరీక్షల కోసం వచ్చిన విద్యార్థులతో ప్రసాదరాజు కాసేపు ముచ్చటించారు. తొలుత భోజన కాలనీలో రూ.20.80 లక్షల వ్యయంతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు కైలా సుబ్బారావు, కె.సీతామహలక్ష్మి, సర్పంచ్ పడవల కుమారి, సత్యనారాయణ, కర్రి ఏసుబాబు, అండ్రాజు చల్లారావు, తిరుపతి గిరి, పాలా రాంబాబు, మోటుపల్లి రామ భాస్కరరావు, కుక్కల కృష్ణమోహన్, బోనం నర్సింహారావు, బర్రి వెంకన్న, రేవు రాంబాబు, అంకెన్న బాషా, ఎంపీడీవో బాలాజీ, వైద్య, సచివాలయం సిబ్బంది, ఆశా వర్కర్లు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి భరోసా

పెనుగొండ: రాష్ట్రంలో ప్రజారోగ్య పరిరక్షణకు జగనన్న ఆరోగ్య సురక్ష ఎంతగానో దోహదపడుతుందని రుడా చైర్‌పర్సన్, వైఎస్సార్ సీపీ ఆచంట నియోజకవర్గ పరిశీలకురాలు మేడపాటి షర్మిలా రెడ్డి అన్నారు. శుక్రవారం పెనుగొండ మండలం వెంకట్రామపురంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలోని పేదల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారన్నారు. ఇకపై ప్రతి నెలా రోగుల ఇంటికే వచ్చి వైద్యం అందిస్తారన్నారు. పేదల సంక్షేమంతో పాటు విద్య, వైద్యం అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పిల్లి అనంతలక్ష్మి నాగన్న, ఎంపీటీసీ సభ్యురాలు పెన్మెత్స లలిత, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, యువజన విభాగం కార్యదర్శి జెంట్రీ శ్రీనివాస్, పార్టీ మండల కన్వీనర్ నల్లిమిల్లి వేణు ప్రతాపరెడ్డి, ఉప సర్పంచ్ గంగోలు పండు, మండల ఉపాధ్యక్షుడు పులిదిండి, వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు కండెల్లి రాజారామ్, చిన్నం రామిరెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్య సమాజానికి కృషి

యలమంచిలి: ఆరోగ్యవంతులైన మనుషులతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. కట్టుపాలెంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గోపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనంద ప్రకాష్, వైఎస్సార్ సీపీ చింతలపూడి, దెందులూరు నియోజకవర్గాల పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యద్ద తాతాజీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమార దత్తాత్రేయ వర్మ, ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, పార్టీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు, సచివాలయ మండల కన్వీనర్ ఓడూరి భాస్కరరావు, సర్పంచ్‌లు పొన్నమండ నాగరాజు, గటిగంటి మహేష్, ఎంపీటీసీ జక్కంశెట్టి శ్రీధర్‌వర్మ, పార్టీ గ్రామ అధ్యక్షుడు పొన్నమండ ముత్యాలరావు, జిల్లా నాయకులు ఉప్పల స్టాలిన్, బోనం బులివెంకన్న పాల్గొన్నారు.



పెనుగొండ: వెంకట్రామపురంలో వైద్య పరీక్షలకు వచ్చిన వారిని పలకరిస్తున్న రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలా రెడ్డి



నరసాపురం రూరల్: మొగల్తూరు జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన ఆరోగ్య సురక్ష శిబిరానికి వచ్చిన విద్యార్థులతో ముచ్చటిస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు



పెనుమంట్ర: ఎస్.ఇల్లిందలపర్రు వైద్య శిబిరంలో అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలిస్తున్న షర్మిలారెడ్డి, వాసురెడ్డి



యలమంచిలి: మండలంలోని కట్టుపాలెంలో రోగులకు మందు కిట్ బ్యాగులు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

యువత ఉపాధి కల్పనకు కృషి



మెగా జాబ్‌మేళాను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: యువత విద్య, ఉపాధి బాధ్యతను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్నారని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. పట్టణంలోని శ్రీ సూర్యా విద్యాసంస్థ, వికాస సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం సూర్యా కళాశాల వద్ద మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రసాదరాజు హాజరై జాబ్‌మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువుకు ప్రభుత్వం అనేక పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని చెప్పారు. అలాగే చదువు పూర్తయిన తర్వాత వారికి ఉద్యోగం, ఉపాధి కల్పించే దిశగా కూడా పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సూర్యా కళాశాల కరస్పాండెంట్ బ్రహ్మాజీ మాట్లాడుతూ వృత్తి విద్యా కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు ప్రస్తుతం మెండుగా ఉన్నాయన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 1,200 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా, 200 మందికి ఆఫా యింట్‌మెంట్ లెటర్లు ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, వార్డు కౌన్సిలర్ సోమరాజు దుర్గాభవాని, వికాస సంస్థ మేనేజర్ పవన్ కుమార్, సూర్యా కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

పరకాల ట్రస్ట్ సేవలు అభినందనీయం



జిన్నూరుపాలెంలో విద్యార్థులకు సైకిళ్లు అందజేస్తున్న ఎంపీటీసీ కడలి పద్మావతి

పోడూరు: పేద విద్యార్థులకు పరకాల ట్రస్ట్ అందిస్తున్న సహకారం అభినందనీయమని జిన్నూరు ఎంపీటీసీ–2 కడలి పద్మావతి అన్నారు. కుటుంబ పరకాల ట్రస్ట్, పాలకొల్లు విద్యా వైద్య సమాఖ్య ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ప్రతిభా పరీక్షలో జిన్నూరుపాలెం యూపీ స్కూల్‌కు చెందిన 7వ తరగతి విద్యార్థులు బొక్కా దివ్యశ్రీ, ఇళ్ల అతిథ్య ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పరకాల ట్రస్ట్ బహుమతిగా అందజేసిన రూ.12 వేల విలువైన సైకిళ్లను శుక్రవారం ఎంపీటీసీ పద్మావతి చేతుల మీదుగా అందజేశారు. అలాగే స్కూల్‌కు ఇచ్చిన రూ.10 వేల విలువైన వంట సామాగ్రిని కూడా హెచ్ఎం ఆర్.గోవిందరాజు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు కడలి సూర్యచంద్రరావు, పీఎంసీ చైర్మన్ కుక్కల లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదల పాలిట వరం వైఎస్సార్ బీమా

పెనుగొండ: వైఎస్సార్ బీమా పేదల పాలిట వరమని ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ అన్నారు. కొడమంచిలి పెదపేటకు చెందిన పిల్లి శ్రీను మృతి చెందగా, బీమా సొమ్ము రూ.లక్ష చెక్కును శుక్రవారం అతని కుటుంబ సభ్యులకు అందించారు. అలాగే ఇటీవల చనిపోయిన మేకా శ్రీను కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో పిల్లి సరతన్నాలు, వెల్ఫేర్ అసిస్టెంట్ భవాని, వలంటీర్లు ఊడి మేక్, జక్కుల మురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకుడు పోలిశెట్టి వనమరాజులు పాల్గొన్నారు.

బల్లిపాడులో..

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు మండలం బల్లిపాడు గ్రామానికి చెందిన నేతల ఆదెమ్మ కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా కింద మంజూరైన రూ.10 వేలు నగదును వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు భూపతిరాజు వేణుగోపాలరాజు అందజేశారు. ఆదెమ్మ (50) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. మట్టిఖర్చుల నిమిత్తం రూ.10వేలు తక్షణ సాయంగా మంజూరు అయ్యాయి. మిగిలిన రూ.90వేలు బాధిత కుటుంబ సభ్యుల బ్యాంక్ ఖాతాకు జమకానున్నాయని వేణుగోపాలరాజు తెలిపారు. వలంటీర్ బండెల లక్ష్మణకుమార్, కాగిత అశోక్, బండెల నరేష్‌బాబు, నేతల మోహనరావు, బండెల రత్నబాబు, యాలింగి నరసింహమూర్తి, బళ్ల వెంకట్రావు పాల్గొన్నారు.

నా భూమి - నా దేశం

యలమంచిలి: నా భూమి – నా దేశం కార్యక్రమంలో భాగంగా మండలంలోని 23 గ్రామ సచివాలయాల నుంచి సేకరించిన మట్టి, ధాన్యంను ఒక కలశంలో నింపారు. ఆ కలశాన్ని ఎంపీపీ రావూరి వెంకటరమణ చేతుల మీదుగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సీల్ వేయించి జిల్లా కేంద్రం భీమవరం పంపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చిటకం త్రిమూలపాజీ, ఈఓపీఆర్డీ అమర్ షరీఫ్, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వరిలో ఎండాకు తెగులు నివారణకు సూచనలు

పెనుమంట్ర: ప్రస్తుతం వరిలో బాక్టీరియా ఎండాకు తెగులు ఉందని ఉండి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం వెల్లడించింది. శుక్రవారం వ్యవసాయశాఖ అధ్యక్షులతో పెనుమంట్ర మండలంలోని పెనుమంట్ర, బ్రాహ్మణచెర్వు, వెలగలవారిపాలెం, ఆలమూరు గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంటీయూ 1318 స్వర్ణ రకాలలో బాక్టీరియా ఎండాకు తెగులు లక్షణాలు కనిపిస్తున్నాయని, దీనివల్ల తెగులు సోకిన వరి పొలంలో మరో పొలానికి నీరు వెళ్లినా ఈ తెగులు సోకుతుందని స్పష్టం చేశారు. దీని నివారణకు కోప్పర్ ఆక్సీ క్లోరైడ్, ప్లాంటోమైసిన్ కలిపి పిచికారీ చేస్తే ఈ తెగులును అరికట్టవచ్చని వారు తెలిపారు. ఉండి శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్.మల్లికార్జునరావు, డాక్టర్ ఎ.రాజేష్, డాక్టర్ ఎ.ఆర్.నందకుమార్, మండల వ్యవసాయాధికారి అడబాల బోజ్జులు, ఏఈఓలు సత్యనారాయణ, దుర్గాభవాని, రైతులు పాల్గొన్నారు.

వివాదాస్పదంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

- నిలిచిన రిజిస్ట్రేషన్‌లు
- కక్షిదారుల ఇబ్బందులు



నరసాపురంలో గేటు మూసివేసి ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

నరసాపురం: నరసాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వివాదాస్పదంగా మారింది. కార్యాలయ వ్యవహారాలపై ఇటీవల కాలంలో ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి. అయితే శుక్రవారం అర్థాంతరంగా ఉద్యోగులు, సిబ్బంది కలిసి రిజిస్ట్రేషన్‌లు నిలిపివేసి మరోసారి వివాదాస్పదమైంది. సబ్ రిజిస్ట్రార్ వి.సురేష్ సెలవు పెట్టారు. నిబంధనల ప్రకారం సబ్ రిజిస్ట్రార్ సెలవు పెడితే మరొకరికి ఇన్‌చార్జ్ బాధ్యతలు ఇస్తారు. అదే క్రమంలో శుక్రవారం ఒక ఉద్యోగికి బాధ్యతలు ఇచ్చారు. అయితే ఆ ఉద్యోగి రిజిస్ట్రేషన్‌లు చేయడానికి అనాసక్తి చూపేడట. రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన కక్షిదారులు అడిగినా కూడా కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది సమాధానం చెప్పే పరిస్థితి లేదు. దీంతో కక్షిదారులు ఇబ్బంది పడ్డారు. సరిగ్గా 5 నెలల క్రితం ఇక్కడ సబ్ రిజిస్ట్రార్‌పై ఏసీబీ దాడులు జరిగి ఆయనను వేరే ప్రాంతానికి బదిలీ చేశారు. అయినా కూడా కార్యాలయ వ్యవహారాల్లో తీరు మారలేదు. కొందరు ఉద్యోగులు నిబంధనలు ఉల్లంఘించి కార్యాలయంలో సొంత సిబ్బందిని నియమించుకుని పనులు చేయించుకుంటున్నట్టు సమాచారం. ఈ విధంగా 5గురు పనిచేస్తున్నారని చెబుతున్నారు. వెంటనే ఈ కార్యాలయ వ్యవహారాలపై ఉన్నతాధికారులు దృష్టిపెట్టాలని రిజిస్ట్రేషన్‌దారులు కోరుతున్నారు. రిజిస్ట్రేషన్లు నిలిపివేసిన అంశంపై సదరు ఉద్యోగిని వివరణ కోరగా, తాను ఉన్నతాధికారుల అనుమతి తీసుకున్నానని చెప్పారు. ప్రైవేట్ సిబ్బంది కార్యాలయంలో పనిచేస్తున్న అంశం తన పరిధిలోనిది కాదని, రెగ్యులర్ సబ్ రిజిస్ట్రార్‌ను అడగాలని చెప్పారు.

రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు మేడపాడు విద్యార్థులు

యలమంచిలి: రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు మేడపాడు హైస్కూల్ విద్యార్థులు తొమ్మిది మంది ఎంపికయ్యారని స్కూల్ హెచ్ఎం డి.ప్రసాద్ తెలిపారు. ఎంపికైన వారిలో అండర్–14 బాలుర విభాగంలో ఒకరు, బాలికల విభాగంలో ఒకరు అండర్–17 బాలుర విభాగంలో ముగ్గురు, బాలికల విభాగంలో నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. అండర్–14 విభాగంలో ఎస్.అభిషేక్, పి.హిమజ, అండర్–17 బాలుర విభాగంలో యు.సునంతకుమార్, జి.కల్యాణ్‌కుమార్, వి.తేజోదయ బాలికల విభాగంలో కె.రమ్య, ఎం.పదిమజ, డి.మహిమ, ఎస్.భవాని ఉన్నారన్నారు. వీరందరిని, వీరికి శిక్షణ ఇచ్చిన పీడీ రేలంగి రామకృష్ణను ఆయనతో పాటు పాఠశాల ప్రధాన సహాయకులు వేణుగోపాల్‌చార్యులు, స్టాఫ్, సెక్రటరీ కె.కనక దుర్గారావు అభినందించారు.

విద్యార్థులు సమాజాన్ని అధ్యయనం చేయాలి

పాలకొల్లు అర్బన్: విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అధ్యాపకులు బోధించాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు శ్రీ అల్లపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు జరిగాయి. గోపి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.రాజరాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ టి.కృష్ణ, పూర్వ విద్యార్థులు కొమ్ముల మురళీకృష్ణ, నిమ్మకాయల రామకృష్ణ, త్రినాథరావు, కళాశాల స్టూడెంట్స్ కౌన్సిల్ కన్వీనర్ డాక్టర్ వి.విజయలక్ష్మి, కో కన్వీనర్ జేడీ శ్రీనివాసరావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కత్తిపీటతో గాయపర్చిన వ్యక్తిపై కేసు నమోదు

సాక్షి, భీమవరం: కత్తిపీటతో గాయపర్చిన వ్యక్తిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు భీమవరం వన్‌టౌన్ హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని మెంటేవారి వీధికి చెందిన శివ కోటేశ్వరరావు భార్యతో అదే ప్రాంతానికి చెందిన కొయ్యాని రాంబాబు మాట్లాడుతుండటంతో తన భార్యతో ఎందుకు మాట్లాడుతున్నావని ప్రశ్నించినందుకు అతను కొట్టి గాయపర్చాడని ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేయగా, సీఐ అడబాల శ్రీను దర్యాప్తు చేస్తున్నారని వెంకటేశ్వరరావు చెప్పారు.